www.aksharadarbar.com
గురువారం 19, సెప్టెంబర్ 2024

అక్షర దర్బార్
voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :193 | పేజీలు : 05 | వెల : 05



ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

- వచ్చే నెలాఖరుకల్లా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- వైద్య కళాశాలను ప్రారంభించిన ముగ్గురు మంత్రులు

05

కోల్డ్ వార్!

- అటవీ శాఖలో ఇద్దరు అధికారుల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం
- విధుల నిర్వహణలో ఎఫ్ ఆర్ వో, డీఆర్ వో నడుమ వివాదం
- ఓ రోజు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు చాంబర్ లోనే డిష్యుం డిష్యుం
- ఎఫ్ ఆర్ వోపై పోలీసులకు డీఆర్వో ఫిర్యాదు
- తాజాగా అతని శాఖలోని ఉద్యోగ సంఘాల వద్దకు పంచాయతీ
- ఫారెస్ట్ డిపార్ట్ మెంట్‌లో హాట్ టాపిక్ గా బ్యాచ్ మేట్స్ లొల్లి

అటవీ శాఖలో ఇద్దరు అధికారుల మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. హనుమకొండ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పనిచేస్తున్న సదరు అధికారులు ఎవరికి వారే తగ్గేదేలే అనే రీతిలో తలపడుతుండటం డిపార్టుమెంటులో ఆసక్తికర చర్చనీయాంశమైంది. ఓ సందర్భంలో వీరిద్దరి మధ్య డిష్యుం డిష్యుం కూడా జరిగినట్లు తెలిసింది. ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆఫీసు చాంబర్ లోనే ఓ అధికారి మరో అధికారిని కొట్టినట్లు సమాచారం. ఈ లొల్లిపై పోలీసులకు ఫిర్యాదు కూడా

02

అందినట్లు సమాచారం. ఆ తర్వాత ఈ పంచాయతీ అటవీ శాఖలోని ఉద్యోగ సంఘాల వద్దకు చేరింది. ఇద్దరితో మాట్లాడి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే పనిలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉండటం శాఖలో హాట్ టాపిక్ గా మారింది. గొడవ పడుతున్న ఇద్దరు అధికారులు బ్యాచ్ మేట్స్ కావడం, వేరువేరు పోస్టుల్లో ప్రస్తుతం ఒకే రేంజ్ లో పనిచేస్తుండటం విశేషం.

–అక్షరదర్బార్, హనుమకొండ

రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

ఖర్గేకు హరీష్ రావు బహిరంగ లేఖ

04

రైతులకు తీపికబురు!

దసరాకు రైతు భరోసా డబ్బులు

తెలంగాణ రాష్ట్ర రైతులకు అదిరిపోయే శుభవార్త అందింది. దసరా లోపు రైతు భరోసా నిధులు రిలీజ్ చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సన్నాహాలు.. చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల 20వ తేదీ అంటే రేపు తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల పైన ఓ కీలక నిర్ణయం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటుందని సమాచారం. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన రైతు భరోసా నిధులను రిలీజ్ చేసేందుకుందు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఎకరానికి రూ.15వేల చొప్పున ఏడాది మొత్తంలో రైతుల ఖాతాలో జమ చేస్తామని కాంగ్రెస్.. ఎన్నికల ప్రచారంలో చెప్పింది. ఎన్నికల హామీని దసరా కానుకగా అందించేందుకు ఆడబ్బులను రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

- అక్షర దర్బార్, హైదరాబాద్

స్కూళ్లకు దసరా సెలవులు

- 2 నుంచి 14 వరకు సెలవులను ప్రకటించిన సర్కార్
- 12న దసరా పండుగ

04

కోల్డ్ వార్!

- అటవీ శాఖలో ఇద్దరు అధికారుల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం
- విధుల నిర్వహణలో ఎఫ్ ఆర్ వో, డీఆర్ వో నడుమ వివాదం
- ఓ రోజు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు చాంబర్ లోనే డిష్యుం డిష్యుం
- ఎఫ్ ఆర్ వోపై పోలీసులకు డీఆర్ వో ఫిర్యాదు
- తాజాగా అతని శాఖలోని ఉద్యోగ సంఘాల వద్దకు పంచాయతీ
- ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ లో హాట్ టాపిక్ గా బ్యాచ్ మేట్స్ లొల్లి

అక్షరదర్బార్, హనుమకొండ : అటవీ శాఖలో ఇద్దరు అధికారుల మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. హనుమకొండ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పనిచేస్తున్న సదరు అధికారులు ఎవరికి వారే తగ్గేదేలే అనే రీతిలో తలపడుతుండటం డిపార్టుమెంటులో ఆసక్తికర చర్చనీయాంశమైంది. ఓ సందర్భంలో వీరిద్దరి మధ్య డిష్యుం డిష్యుం కూడా జరిగినట్లు తెలిసింది. ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆఫీసు చాంబర్ లోనే ఓ అధికారి మరో అధికారిని కొట్టినట్లు సమాచారం. ఈ లొల్లిపై పోలీసులకు ఫిర్యాదు కూడా అందినట్లు సమాచారం. ఆ తర్వాత ఈ పంచాయతీ అటవీ శాఖలోని ఉద్యోగ సంఘాల వద్దకు చేరింది. ఇద్దరితో మాట్లాడి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే పనిలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉండటం శాఖలో హాట్ టాపిక్ గా మారింది. గొడవ పడుతున్న ఇద్దరు అధికారులు బ్యాచ్ మేట్స్ కావడం, వేరువేరు పోస్టుల్లో ప్రస్తుతం ఒకే రేంజ్ లో పనిచేస్తుండటం విశేషం.

- అసలేం జరిగింది

అటవీ శాఖలో హనుమకొండ జిల్లాలో హనుమకొండ కేంద్రంగా ఒక రేంజ్ కార్యాలయం పనిచేస్తున్నది. ఈ రేంజ్ అధికారి(ఎఫ్ ఆర్ వో)గా బిక్షపతి, ఈ రేంజ్ పరిధిలోని పరకాల సెక్షన్ లో డిప్యూటీ రేంజ్ అధికారి(డీఆర్ వో)గా మైసయ్య విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల పరకాల సెక్షన్ పరిధిలోని కాట్రపల్లి బీటు ఆఫీసర్ పోస్ట్ ఖాళీ అయినట్లు తెలిసింది. ఈ క్రమంలో కాట్రపల్లి బీట్ ఆఫీసర్ గా అదనపు బాధ్యతలు తీసుకోవాలని రేంజ్ అధికారి బిక్షపతి మైసయ్యకు సూచించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనపై మైసయ్య అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది. డీఆర్ఓగా ఉన్న తనకు ఇప్పటికే పని భారం ఉందని, కాట్రపల్లి బీట్ ఆఫీసర్ అదనపు బాధ్యతలను మరో బీట్ ఆఫీసర్ కు అప్పగించాలని మైసయ్య పేర్కొన్నట్లు సమాచారం. దీంతో ఈ అంశాన్ని ఎఫ్ ఆర్ ఓ బిక్షపతి శాఖలోని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఫలితంగా అప్పటికే బిక్షపతి, మైసయ్య మధ్య వివిధ అంశాలపై రగులుతున్న వివాదం తారస్థాయికి చేరినట్లు సమాచారం. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం హనుమకొండ ఎఫ్ ఆర్ ఓ కార్యాలయంలో బిక్షపతి చాంబర్ లోనే బిక్షపతి, మైసయ్య మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. మాట మాట తిరగడంతో బిక్షపతిని మైసయ్య కొట్టినట్లు కూడా శాఖలో ప్రచారం జరిగింది. ఈ ఘర్షణ తర్వాత మైసయ్య సుబేదారి పోలీసులకు తనను కులం పేరుతో దూషించాడని బిక్షపతిపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే డిపార్ట్మెంట్ కు సంబంధించిన వ్యవహారం కావడం వల్ల శాఖలోనే మాట్లాడుకోవాలని కొందరు సూచించడం వల్ల మైసయ్య ఫిర్యాదుపై కేసు నమోదు కాలేదని తెలిసింది. అటవీ శాఖలో సెక్షన్ అధికారులుగా ఉద్యోగంలో ఒకేసారి చేరిన బిక్షపతి, మైసయ్య మధ్య తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలి వానగా మారినట్లు తెలుస్తుంది. కాట్రపల్లి బీట్ ఆఫీసర్ ఇన్చార్జి విషయమే కాకుండా బిక్షపతి, మైసయ్య మధ్య డిపార్ట్మెంట్ కు సంబంధించి వివిధ అంశాలపైనా వివాదం నడుస్తున్నట్లు సమాచారం. ఈ ఇద్దరు కూడా శాఖలో మరో కొద్ది నెలల్లో ఉద్యోగ విరమణ చేయనున్నట్లు తెలిసింది.

ఉద్యోగ సంఘాల వద్దకు...

ఎఫ్ఆర్ ఓ బిక్షపతి, డీఆర్ఓ మైసయ్య పంచాయతీ తాజాగా అటవీ శాఖలోని జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ వద్దకు చేరినట్లు తెలిసింది. ఎఫ్ఆర్ వో బిక్షపతి తనను శాఖలో అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని మైసయ్య జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ విషయమై శాఖలోని ఫారెస్ట్ రేంజ్ అధికారుల అసోసియేషన్ ప్రతినిధులతో కూడా చర్చించి బిక్షపతి, మైసయ్య మధ్య తలెత్తిన వివాదానికి తరలించటంపై దృష్టి సారించినట్లు తెలిసింది ప్రస్తుతం ఎఫ్ఆర్ఓ బిక్షపతి, డీఆర్ఓ మైసయ్య లొల్లి డిపార్టుమెంటులో ఆసక్తి రేపుతుంది. ఎఫ్ఆర్ ఓ బిక్షపతిపై శాఖలోని సిబ్బందిలో కూడా కొందరు వివిధ అంశాలపై ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది.

అందని ద్రాక్షగా
కాటారం మినీ స్టేడియం..!

- హామీలకే పరిమితమవుతున్న మినీ స్టేడియం
- మినీ స్టేడియం ..కాటారం కల
- కొరవడిన ప్రజాప్రతినిధుల, అధికారుల ప్రోత్సాహం
- సబ్ కలెక్టర్ పైనే మినీ స్టేడియం ఆశలు



సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందిస్తున్న జక్కు శ్రావణ్

అక్షర దర్బార్,కాటారం : పాలకులు,ప్రభుత్వాలు మారుతున్న కాటారంలో మినీ స్టేడియం నిర్మాణం మాత్రం హామీలకే పరిమితమవుతోంది.స్టేడియం ఏర్పాటుకై స్థానిక ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థ,ప్రజా సంఘాలు ఎవరూ శ్రద్ధ వహించకపోగా మాకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు పట్ల కాటారం ప్రజానికం గుర్రుగా ఉన్నాట్లు తెలుస్తోంది.భవిష్యత్తు తరాల ఆకాంక్షైనా మినీ స్టేడియం ఏర్పాటు సాధనకై ఎవరూ ముందుకురాకపోవడంతో అందని ద్రాక్షగా కాటారం మినీ స్టేడియం ఊరిస్తోంది.దీంతో కాటారం సబ్ డివిజన్ మండలాల పరిధిలో గల గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైందని పలువరు అభిప్రాయపడుతున్నారు.కాటారం మండల కేంద్రంలో తిమ్మన్నకుంట చెరువు శిఖం భూమి ఖాళీగా ఉండగా రాజకీయ పార్టీ నాయకుల మధ్య సమన్వయ లోపం కారణంగా మినీ స్టేడియం నిర్మాణానికి నోచుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో మినీ స్టేడియంకై స్పోర్ట్ అథారిటీ,కలెక్టర్లు వచ్చి తిమ్మన్నకుంట చెరువును మినీ స్టేడియంగా వాడుకోవచ్చని ఆర్డర్ కాపీలు జారీ చేసినా అధికారుల నిర్లక్ష్యమో లేక స్థానికల ప్రజాప్రనిధుల అలసత్వమో మినీ స్టేడియానికి నోచుకోవడం లేదు.దీనిపై కాటారం ప్రజానికం సోషల్ మిడీయా వేదికగా గొంతెత్తుతుండగా యాథావిధిగా సంబంధిత వ్యవస్థ మౌనం వహిస్తున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వీ వాంట్ మినీ స్టేడియం అంటూ వాట్సాప్ గ్రూపుల్లో చర్చలు జరుగుతుండగా ప్రస్తుతం ఈ చర్చ హాట్ టాపిక్గా మారింది.

మినీ స్టేడియం.. కాటారం కల

కాటారం ...సబ్ డివిజన్ కేంద్రంగా విరాజిల్లుతున్న మండలం.కాటారం పరిధిలో ఐదు మండలాలు ఉండగా పెద్ద దిక్కుగా పాత్ర వహిస్తున్న మండలకేంద్రం కాటారం. అలాంటి కాటారంలో అన్ని రకాల సదుపాయాలు,సౌకర్యాలు ఉండాల్సింది ఉండగా అవేమి లేకుండా పేరుకే కాటారం అనేలా అపకీర్తిని మూటకట్టుకుంటున్న తీరు స్థానికులను మింగుడుపడనీయడం లేదు.కాటారంలో గురుకుల,బీసీ వెల్ఫేర్,బాలబాలికల విద్యాసంస్థలు ఉండగా అందులో చదువుకుంటున్న విద్యార్థులు పలు క్రీడా విభాగాల్లో పాల్గొంటూ కాటారం సబ్డివిజన్ కు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారు.అయితే కొన్ని పాఠశాలలకు క్రీడా స్థలం ఉండగా మరికొన్ని పాఠశాలలకు క్రీడా స్థలాలు లేకపోవడంతో సాధన చేయలేక క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్న దుస్థితి లేకపోలేదు.అంతే కాకుండా స్థానిక ప్రజానికానికి సైతం కనీసం వాకింగ్ చేసుకోవడానికి గ్రౌండ్ లేకుండా పోవడం ఇబ్బందికరంగా మారింది.దీంతో గత కొన్నాళ్లుగా కాటారంలో మినీ స్టేడియం నిర్మాణం సాకారంపై సందిగ్ధత నెలకొంటూనే ఉంటున్న తీరుపై కాటారం ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

సబ్ కలెక్టర్ పైనే ఆశలు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాటారం సబ్ డివిజన్కు గానూ ఐఏఎస్ క్యాడర్ వ్యక్తిని అధికారిగా కేటాయిస్తూ సబ్ కలెక్టర్ పోస్టును కేటాయించింది.దీంతో కాటారం సబ్ కలెక్టర్గా మయాంక్సింగ్ ఇటీవల బాధ్యతలు స్వీకరించగా తనదైన శైలిలో సబ్కలెక్టర్ విధులు నిర్వర్తిస్తూ అధికారులను ఉరుకుల పరుగులు పెట్టిస్తున్న తీరుపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.ఈక్రమంలో కాటారం దశాబ్దాల కలైన మినీ స్టేడియం ఏర్పాటుకు సబ్కలెక్టర్ పైనే ఆశలు పెట్టుకుంటున్నారు.అందనీ కలగా ఉన్న మినీ స్టేడియం సబ్ కలెక్టర్ కృషితో కచ్చితంగా ఏర్పాటుచేస్తారనే ధీమా ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.స్థానికంగా ఉంటుండగా ఐఏఎస్ క్యాడర్ కావడంతో మినీ స్టేడియం అవుతుందనే ధీమా అందరిలో వ్యక్తమవుతున్నది.ఇటీవల కాటారం మండలకేంద్రానికి చెందిన జక్కు శ్రావణ్ అనే యువకుడు సబ్ కలెక్టర్ ను కలిసి మినీ స్టేడియం ఏర్పాటుకై వినతి పత్రాన్ని అందించారు.అయితే ఓ పక్క కాటారం మండల వాస్తవ్యుడైన ఐటీ మినిష్టర్ దుద్దిల్ల శ్రీధర్బాబు దృష్టికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకెళ్లగా మినీ స్టేడియం ఏర్పాటుకు హామి ఇచ్చినట్లు సమాచారం.ఏదైమైనా క్రమంక్రమంగా కాటారంలో మినీ స్టేడియం అనేది ప్రజల ఆకాంక్షగా రూపుదిద్దుకుంటుండగా పాలకులు ఏమేర చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

పట్టణంలో పారిశుధ్య పనులు చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్

డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అక్షర దర్బార్, పరకాల : పట్టణంలోని సీఎస్ఐ కాలనీలో చెత్తా చెదారంతో డ్రైనేజీ నిండి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని, మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ.. కాలనీలో పారిశుధ్య చర్యలు చేపట్టకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చిన్నపిల్లలు విష్యజ్వరాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు సీఎస్ఐ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మడికొండ సిద్ధు, చక్కని శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ లో గిరిజన విద్యార్థి ప్రతిభ

అజ్మీరా బాలాజీనాయక్

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం గ్రామానికి చెందిన అజ్మీరా మాన్ సింగ్-సారమ్మ దంపతుల కుమారుడు బాలాజీ నాయక్ యూపీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి అసిస్టెంట్ డైరెక్టర్ గా (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్) ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన బాలాజీనాయక్ తల్లిదండ్రులతో పాటు కూలీ పనులకు వెళ్తూ ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

బెంబేలెత్తుతున్న వాసవీనగర్ వాసులు

పట్టించుకోని అధికారులు

చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

కిందికి వేళాడుతున్న విద్యుత్ వైర్లు

అక్షర దర్బార్, మహాదేవపూర్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మహాదేవపూర్ మండల కేంద్రంలోని వాసవి నగర్ లో కరెంటు వైర్లు కిందికి వేళాడుతూ ప్రమాదకరంగా మారాయి. పాదచారులకు సైతం తగిలేలా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయకుండా విద్యుత్ శాఖ సిబ్బంది ఏం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగినా అధికారుల తీరు మాత్రం మారడం లేదని వారు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని కోరుతున్నారు.

మోడీతోనే పేద ప్రజల కళలు సాకారం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు నిషిదర్ రెడ్డి

రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు

అక్షర దర్బార్, భూపాలపల్లి : దేశంలో పేద ప్రజల కళలను సాకారం చేస్తున్నది భారత ప్రధాని నరేంద్రమోడీ మాత్రమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి అన్నారు. గురువారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి హాజరై మాట్లాడారు. మోడీ పరిపాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతోందని అన్నారు. కార్యక్రమంలో లింగంపల్లి ప్రసాద్ రావు, బట్టు రవి, దొంగల రాజేందర్, వేషాల సత్యవతి, సామల మధుసూదన్ రెడ్డి, మచ్చనేని రవీందర్, రెంటాల విప్లవ్ కుమార్, ఊరటి మునేందర్, తుమ్మేటి రామిరెడ్డి, బుర్ర వెంకటేష్, దాసరి తిరుపతిరెడ్డి, మంద మహేష్, నవీన్ రావు, జంజర్ల సురేష్, కర్రె మనోహర్, కర్ర జయపాల్ రెడ్డి, కడువేని రాకేష్, వాకటి రాజు, బానోతు రాజేందర్, ఎర్ర రాకేష్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, అంబటి రాజ్, కుమార్ గుండా, మణికుమార్, పున్నంచందర్, ఏనోజు శివరాజ్, చెక్క శంకర్, బోల్లపల్లి తిరుపతి పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి మొలుగూరి పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన ఏకు రాజమౌళి మృతి చెందగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి గురువారం ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకు రాజమౌళి తన బాల్య మిత్రుడని తన మిత్రుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఆయనతోపాటు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మెరుగు శ్రీశైలం, దుబాసి వెంకట స్వామి, మంద టూనీట్ , బలభద్ర రాజు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తే సహించేది లేదు

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ముక్తేశ్వర్

అక్షర దర్బార్, రేగొండ: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని చూస్తే సహించేది లేదని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మాదూరి ముక్తేశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముక్తేశ్వర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి వేరే పేరును పెట్టాలని చూస్తుందని అన్నారు. పొట్టి శ్రీరాములు పేరుని యధావిధిగా కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఆర్యవైశ్య రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలు రాజకీయ పార్టీలకు పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని డి మాండ్ చేస్తూ వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

ఈనెల 21 లోపు అభ్యంతరాలు తెలపాలి

ఎంపీడీవో శ్రీనివాస్

అక్షర దర్బార్, పరకాల: గ్రామ పంచాయతీ ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21వ తేదీ లోపు తెలుపాలని నడికూడ ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా ఓటర్ జాబితా రూపొందించామని ఎంపీడీవో తెలిపారు. ఓటర్ జాబితాలో పేరు లేనివారు గ్రామంలోని బూత్ లెవెల్ ఆఫీసర్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు .ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి, బిజెపి నుంచి జి రాజిరెడ్డి, కోటేశ్వర్, దివాకర్ కాంగ్రెస్ నుండి కే మల్ హాల్ రావు, గడాల రమేష్ ,రావుల సురేష్ ,వెంకటేష్, బి ఆర్ఎస్ నుంచి దురిశెట్టి చంద్రమౌళి, ధర్మ సమాజ్ పార్టీ నుంచి ఎం ప్రవీణ్ పాల్గొన్నారు.

ఓటర్ లిస్టులో అభ్యంతరాలు తెలపండి

ఎంపీడీవో వెంకటేశ్వర్లు

రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలోని ఆయా గ్రామపంచాయతీలలో ఓటర్ లిస్టు వివరాలను తెలియపరుస్తూ నోటీస్ బోర్డ్ పై ఉంచామని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే లిఖితపూర్వకంగా మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీల సాధారణ ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్ లిస్ట్ వివరాలను మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో పెట్టామని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే మండల పరిషత్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా అందజేయాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మండలాల అధ్యక్షులు అక్బర్ ఖాన్, లింగంపల్లి శ్రీనివాసరావు, ఆకుల శ్రీధర్ తోపాటు పలుపాటిల నాయకులు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలి

అక్షర దర్బార్,మహాదేవపూర్ :వికారాబాద్ జిల్లా పూడూరులో వినాయక నిమజ్జనంలో అపశృతిని కలిగించిన ఎస్సై మధుసూదన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు తీసుకువెళ్తుండగా మద్యం మత్తులో వచ్చిన ఎస్సై మధుసూదన్ రెడ్డి భక్తులను దుర్భాషలాడి అడ్డగా వచ్చిన వార్డుమెంబర్ సుజాతను చేయి పట్టి లాగిన ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి : ఎంపీడీవో

స్వచ్ఛత సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

అక్షర దర్బార్, మల్హర్ : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ శ్యాంసుందర్ అన్నారు. గురువారం తాడిచెర్ల పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

రూ.4 కోట్లతో ఆధునిక వనరులు

- రీజనల్ సైన్స్ సెంటర్ సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- అభివృద్ధి పనుల ప్రతిపాదనల పరిశీలన

సైన్స్ సెంటర్ ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

అక్షరదర్బార్, హనుమకొండ: రీజనల్ సైన్స్ సెంటర్ లో ఆధునిక సైన్స్ వనరుల కల్పనతో పాటు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సైన్స్ సెంటర్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డు జూపార్కు సమీపంలోని రీజనల్ సైన్స్ సెంటర్ ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. రీజినల్ సైన్స్ సెంటర్ లోని ఎస్సీ, ఎస్టీ సెల్ భవనంతో పాటు ఆడిటోరియం, ఇన్నోవేషన్ హబ్, ల్యాబ్, ప్రదర్శన యంత్రాలు, సైన్స్ పరికరాలకు సంబంధించిన భవనాలను పరిశీలించారు. సంబంధిత ల్యాబ్ లు, ప్రస్తుతం ఉన్న వనరులు, ఇంకా సైన్స్ సెంటర్ కు కావాల్సిన ఆధునిక సైన్స్ వనరుల గురించి, కుడా ఆధ్వర్యంలో మరమ్మతు పనుల కోసం రూ. 4 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే, కలెక్టర్ కు రీజినల్ సైన్స్ సెంటర్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకైక రీజినల్ సైన్స్ సెంటర్ ఇది అని, సైన్స్ సెంటర్ లో భవనాల మరమ్మతు తోపాటు ఆధునిక సైన్స్ పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సెల్ భవనం చుట్టూ ప్రహరీని నిర్మించాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టి హద్దులను పెట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ లో అత్యవసర పనులు జనవరిలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ లో ఆధునిక వనరులను సమకూర్చినట్లయితే మరింత ఎక్కువ మందికి సైన్స్ కు సంబంధించిన అనేక అంశాలతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి మెంబర్ సెక్రెటరీ డాక్టర్ సంకేత రాజేంద్రప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్ మారుపాక నగేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ప్రాజెక్టు ఆఫీసర్లు డాక్టర్ రామకృష్ణ, సాంబశివరెడ్డి, రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈర్ల రాకేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీష్ రెడ్డి, కుడా ఈఈ భీమ్ రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే ఆరాటం..

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, పరకాల : బీఆర్ఎస్ పార్టీలో రాజకీయంగా తన ఉనికిని చాటుకోవడానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాకులాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఎద్దేవా చేశారు. మండలంలోని ప్రగతి సింగారంలో ఇటీవల గణేశుడి శోభాయాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణపై బుధవారం హనుమకొండలో మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో నిరసన తెలిపారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నిమజ్జనంలో జరిగిన చిన్న ఘటనను రాద్ధాంతం చేసి, గొడవలు సృష్టించారని, దీనిపై పోలీసులు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారని అన్నారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల కనుసైగల్లో పనిచేస్తే కాంగ్రెస్ నాయకుల పై కేసులు ఎందుకు నమోదు అవుతాయో గుర్తించాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా మైలారం గ్రామంలో గ్రామ పంచాయతీలో వినాయకుడిని ప్రతిష్టిస్తే అధికార బలంతో పోలీసులతో లాఠీచార్జి చేయించి, నవరాత్రులు పూర్తికాకుండానే నిమజ్జనం చేయించి, పోలీసులు మిమ్మల్ని సంతృప్తిపరిచారా అని ప్రశ్నించారు. మండలంలో దళిత బంధు పథకం ఇప్పిస్తామని దళితుల వద్ద తాజా మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి లక్షల్లో వసూళ్లకు పాల్పడ్డాడని, ఈ క్రమంలో ఓ దళితుడి వద్ద లక్ష తీసుకొని అడ్డంగా దొరికిపోయిన మాజీ ఎంపీపీని సమర్థిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీపీ పెద్దకోడేపాక, ప్రగతి సింగారం, కొత్తగట్టు సింగారం గ్రామాలలో పనులు చేయకుండా ఇంజనీరింగ్ అధికారులను బెదిరించి అవినీతికి పాల్పడ్డాడని, ఎంపీటీసీలు అప్పటి జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ఫిర్యాదు చేస్తే తప్పు చేయని వారు ఎవరు ఉన్నారు అని వ్యాఖ్యానించిన మీరు నేడు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీసులపై నిందలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు చింతం రవి, వైనాల కుమారస్వామి, బోనపల్లి రఘుపతి రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, వైద్యుల వెంకటరాజు రెడ్డి, శానం కుమారస్వామి, చిట్టి రెడ్డి జంగారెడ్డి, నిమ్మల రమేష్, మోరె శ్రీను, కందగట్ల రవి, ఆడే రాజ్ కుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి స్కూళ్లకు దసరా సెలవులు

- అక్టోబర్ 2 నుంచి 14 వరకు సెలవులను ప్రకటించిన సర్కార్
- 12న దసరా పండుగ

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటించారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి 14 వరకు స్కూళ్లకు దసరా సెలవులు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 12న దసరా పండుగ ఉంది. 15వ తేదీ నుంచి యథావిధిగా పాఠశాలలు తెరుచుకుంటాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. దసరా పర్వదినానికి ముందు తెలంగాణలో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగ ఉంటుంది. అక్టోబర్ 2న ఎంగిలి పూల బతుకమ్మ పండుగతో ప్రారంభమై, దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. దసరాకు రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మ పండుగ ఉంటుంది.

రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- ఖర్గేకు హరీష్ రావు బహిరంగ లేఖ

అక్షర దర్బార్, హైదరాబాద్: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి వినియోగిస్తున్న భాష సరిగ్గా లేదని, ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తమపై రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష, నేరపూరిత వ్యాఖ్యలను అరికట్టడంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీపై బీజేపీ ఎమ్మెల్యే ఒకరు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి మాటల తీరుపై ఎలాంటి చర్యలు లేవని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో ఒక రూల్... గల్లీలో మరో రూల్ ఉందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమని, ఆయనపై పార్టీపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులను అడ్డు పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని విమర్శించారు.

శిథిల విగ్రహాలను తొలగించాలి

మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సిరికొండ విక్రమ్ కుమార్

అక్షర దర్బార్,తొర్రూరు: తొర్రూరు పెద్ద చెరువులో నిమజ్జనం చేసిన శిథిల విగ్రహాలను తొలగించాలని మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సిరికొండ విక్రమ్ కుమార్ అన్నారు. గురువారం తొర్రూరు పెద్ద చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో చెరువు నీరు కలుషితం అవుతుందని అన్నారు. వెంటనే శిథిలాలను డంపింగ్ యార్డుకు తరలించాలని కోరారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

ఎస్ జీఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీల నిర్వహణ

క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం క్రీడా పోటీలను నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలలో పాల్గొన్నారు. వీటిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు జిల్లా క్రీడల సెక్రటరీ సిరంగి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ప్రభాకర్ రెడ్డి, సరిత, పీడీలు పూర్ణిమ, కార్తీక్ పాల్గొన్నారు.

వైద్య కళాశాలను ప్రారంభిస్తున్న మంత్రులు, పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్

- వచ్చే నెలాఖరుకల్లా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- నర్సంపేటలో వైద్య కళాశాల ప్రారంభం
- హాజరైన మంత్రులు పొంగులేటి, రాజనర్సింహ, సీతక్క

హామీలన్నీ అమలు చేస్తాం

అక్షర దర్బార్, నర్సంపేట : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. రూ.183 కోట్లతో నిర్మించిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను గురువారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డితో కలిసి మంత్రులు ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్య, వైద్యం అమలు పరిచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంద న్నారు. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల హామీగా మాత్రమే ఇచ్చిన వైద్య కళాశాల, ఆసుపత్రిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.183 కోట్లు ఖర్చు చేసి నిర్మించిందని అన్నారు. అలాగే 7వేల మందికి నర్సింగ్ పోస్టులు ఇచ్చి, త్వరలో ఇంకో 2500 మందికి పోస్టింగ్ ఇచ్చే దిశగా నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు వేసి సుమారు రూ.657 కోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రజలకోసం చేసినట్టుగా లేదని, వారి జేబులు నింపుకోవడానికి చేసినట్టుగా ఉందని విమర్శించారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేసి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని ప్రకటించారు. గత పదేండ్లలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయానికి బడ్జెట్ లో రూ.72 వేల కోట్లు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. 27 రోజుల్లో 23 లక్షల మందికి రూ. 18 వేల కోట్ల రైతు రుణాలను రద్దు చేశామని సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ ప్రయోజనం అందలేదని వీలైనంత త్వరలో వాటిని పరిష్కరించి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి రైతన్నకు రుణమాఫీ చేస్తామని అన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయబోతున్నామని ప్రకటించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మారుమూల ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరపున ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. మహిళా సాధికారతతో స్త్రీశక్తి మహిళా క్యాంటీన్ ప్రారంభించుకున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు నాగరాజు, మురళీ నాయక్, కలెక్టర్ సత్య శారద తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో పాల్గొన్న సంఘం నాయకులు

ముమ్మరంగా టీఆర్టీఏఫ్ సభ్యత్వ నమోదు

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆ సంఘం నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ డీఏ లను విడుదల చేయాలని, దసరా కానుకగా పీఆర్సీని ప్రకటించాలని, 317 జీవో బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల నియామకానికి స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ టీఏఫ్ జిల్లా అధ్యక్షుడు పెండెం మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూచనపల్లి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి నలుమాసుల రఘుకుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నామని శంకర్, మండల బాధ్యులు బోయిని సతీష్,గొర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అక్షర దర్బార్,తొర్రూరు: మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాతృమూర్తి సుంచు సోమక్క దశదిన కర్మకు గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతారాయ్ హాజరై, సోమక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మేడారపు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్, ఉపాధ్యక్షులు దుర్గం వినోద్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ హేమంత్ చౌదరి, కేయూ నాయకులు మొగిలి, నరేందర్ పాల్గొన్నారు.

కాటారంలో ప్లాస్టిక్‌పై యుద్ధం!

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

ప్లాస్టిక్ వాడితే రూ.2వేలు ఫైన్

అక్షర దర్బార్,కాటారం: కాటారం మండలకేంద్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై అధికారులు యుద్ధం ప్రకటించారు. కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు గురువారం నుంచి ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులపై నిషేధం విధిస్తున్నట్లు కాటారం ఎంపీవో వీరస్వామి ప్రకటించారు. ఈ నేపథ్యంలో కాటారం మండలకేంద్రంలోని చికెన్ సెంటర్లు,కిరాణా షాపులు,వివిధ వ్యాపార షాపుల వద్ద కార్యదర్శి షగీర్ఖాన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్కు నిషేధిస్తున్నట్లు బోర్డులు ఏర్పాటుచేశారు.

ప్లాస్టిక్ వాడితే రూ.2 వేల ఫైన్

120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్

ప్లాస్టిక్ నివారణ బోర్డులు ఏర్పాటు చేస్తున్న అధికారులు

క్యారీ బ్యాగులు ఎవరైనా వాడినట్లయితే రూ.2వేల ఫైన్ విధించనున్నట్లు కాటారం ఎంపీవో వీరస్వామి వెల్లడించారు. మొదటి హెచ్చరికగా రూ.2వేలతో ఫైన్ విధించి వదిలేస్తామని, మళ్లీ రిపీట్ అయితే షాప్స్ ట్రేడ్ లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

పరామర్శిస్తున్న మాజీ ఎంపీటీసీ విజయ రెడ్డి

బాధిత కుటుంబానికి మాజీ ఎంపీటీసీ పరామర్శ

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల కార్యదర్శి మంథని రాజేందర్ కుటుంబాన్ని గురువారం చింతకాని మాజీ ఎంపీటీసీ విజయ రెడ్డి పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.6వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్, మాజీ అధ్యక్షుడు సిరిపురం శ్రీమన్నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులు ధృవీకరణ పత్రాలను అందజేయాలి

అక్షర దర్బార్, భూపాలపల్లి: జిల్లాస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులకు తెలంగాణ క్రీడాపాలసీ ద్వారా సహకారం అందించేందుకు సమాచారం సేకరిస్తున్నట్లు యువజన క్రీడల అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తమ వివరాలను పొందుపరిచి, క్రీడల సర్టిఫికెట్, రెండు పాస్ ఫొటోలతో ఈనెల 23లోగా జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

కస్తూర్బా విద్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి తనిఖీ

అక్షర దర్బార్, గీసుగొండ: మండలంలోని వంచనగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగది ,స్టోర్ రూమ్, డిజిటల్ క్లాస్ రూం లను పరిశీలించారు. పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలని, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థినిలు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు.